వెంకట్! గులాబీ పూలను చూస్తే నిన్ను చూసినట్లు ఉంటుంది వెంకట్. పెరట్లో పూసే గులాబీలను చూసి ఆనందిద్దామన్నా నేను అశక్తురాలనై పోయాను.

అమ్మపోయాక మరీ ఒంటరి దాన్నయ్యాను. నీవు అక్కడ వున్నావు. నాన్న రోజూ నన్ను కొట్టె దెబ్బలను నీకోసం భరిస్తున్నాను వెంకట్. ఒక్కసారైనా నీవు వస్తావని ఈ ఏడాదిగా చూస్తున్నాను.

నీకు ఉత్తరం రాయాలన్నా ఇప్పుడు కష్టంగా ఉంది. ఇరవై నాలుగు గంటలూ ఈ గదిలో ఖైదీగా ఉంటున్నాను. మన ప్రేమ అజరామరం కావాలని నా ఆశ. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను వెంకట్, ఈ శారీరక పరిస్థితులలో నిన్ను చేరినా— నిన్ను సుఖ పెట్టలేను. మన ప్రేమ శాశ్వతం కావడానికి నేను ఈ లోకం నుండి వెళ్ళిపోతున్నాను వెంకట్. శాశ్వతంగా వెళ్ళిపోతున్నాను.

ఈ ఉత్తరం నీకందుతుందన్న నమ్మకం కూడా లేని స్థితిలో నీకు చెప్పకుండా వెళ్ళిపోతున్నందుకు నన్ను క్షమించవా వెంకట్ నన్ను క్షమించు.

నీ

సంధ్య

"ఈ పరిస్థితుల్లో వెంకట్‌ని ఒంటరిగా ఉంచడం ప్రమాదమే!" అనుకున్నాడు సిద్ధా మనసులో.

"వెంకట్!... నేను నీ గదిలో కొన్నాళ్ళు ఉండొచ్చా?"

"ఎందుకురా?" ఆశ్చర్యంగా అడిగాడు వెంకట్.

"నా పరిస్థితులు నీకు తెలుసు కదా?"

"సరే ఉండు!"

సిద్ధార్థ ఎందుకు ఉంటానన్నాడో వెంకట్‌కి అర్థం కాలేదు. సిద్ధార్థ మాత్రం దాదాపు నెల రోజులు వెంకట్‌తో పాటే ఉండి— అతణ్ణి మామూలు మనిషిని చూశాకగానే ఆ ఇంట్లోంచి వెళ్ళలేదు. కానీ ఎప్పుడు వెంకట్ మాత్రం ఒకే ఒక వాక్యాన్ని కలవరించడం మాత్రం మాన్పించలేకపోయాడు.

"సంధ్యా! నా జీవితంలో సంధ్యను మాత్రమే మిగిల్చి వెళ్ళావు!" ●

# కిడ్నాప్

రాజరాం ఓ బిజినెస్ మ్యాన్. అతనికి మంచి సంపాదన ఉంది. రాజరాం అంటే ఆ ఊరిలో ప్రజలందరికీ ఎంతో గౌరవం. రాజరాంకి ఒక్కగానొక్క కొడుకు రాజ. తన కొడుకుని చిన్నతనంలోనే అమెరికా పంపించాడు చదువుకోసం. తన కొడుకుని అమెరికా పంపించాడే కానీ, ఏ ఒక్కసారి అయి, కొడుకుని చూడడానికి వెళ్ళలేదు. కావలసినంత డబ్బు, తగిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తున్నాడు. ఇరవై ఏళ్ళ తర్వాత రాజ చదువు పూర్తి చేసుకుని వస్తున్న సందర్భంలో— రాజరాం ఎక్కడ లేని ఆనందం పుట్టుకొచ్చింది. ఆ ఆనంద సమయంలో తన బంధువులను, స్నేహితులను, తనతోపాటే వుంటున్న బిజినెస్ మ్యాన్‌లను పిలిపించి ఓ పెద్ద ఫంక్షన్ ఏర్పాటు చేసాడు. చిన్నతనంలో చూసిన రాజాని, ఇప్పుడెలా ఉంటాడో చూడాలని మనసు తహతహలాడుతోంది. బంధువులు, స్నేహితులు అందరు ఎదురు చూడసాగారు. కాసేపటికి ఇంటి ముందు కారు ఆగగానే అందరి ప్రాణాలు లేచి వచ్చాయి. రాజా ఇంట్లోకి రాగానే— ఏం బాబు బాగున్నావా— అని అడిగాడు రాజరం. ఓ. అయాం హ్యాపీ డాడి అన్నాడు రాజ. బాబూ



నీవు అమెరికా నుండి వచ్చిన సందర్భంగా నీ పేరే వ్రాసి ఉంచాను తీసుకో బాబు అనడంతో— వెనుకనుండి పోలీసులు మిస్టర్ కుమార్ యు ఆర్ అండర్ అరెస్ట్! అనగానే. దేనికి సార్ మా వాణ్ని అరెస్ట్ చేస్తున్నారు అని అడిగాడు రాజరాం. సారీ మిస్టర్ రాజరాం గారు మీరు అనుకున్నట్టు ఇతను మీ అబ్బాయి రాజ కాదు. ఇతను ఒక స్మగ్లర్, గూండా— మీరు వేసిన ప్రకటనలో మీ అబ్బాయి రాజా అమెరికా చదువు పూర్తి చేసుకుని వస్తున్నట్టుగా తెలియజేసారు. ఆ ప్రకటన చూసి మీ అబ్బాయి రాజాని కిడ్నాప్ చేసి, మీ అబ్బాయి వేషంలో ఇతను వచ్చాడు. మరి, అయితే మా అబ్బాయి రాజ ఎక్కడ? మీ వాడు వెనక కారులో వస్తున్నాడు— అని చెప్పి మధుని తీసుకుని వెళ్ళిపోయారు పోలీసులు. కొద్ది క్షణాల్లో రాజ రాగానే ఆప్యాయంగా కౌగలించుకుని రెండు కన్నీటి చుక్కలు కార్చాడు. బాబూ ఈ రోజు వ్యవహారాలన్నీ నీవే చూసుకోవాలి. నేను కొన్నాళ్ళపాటు కాశీ యాత్రలకు వెళ్ళి వస్తాను— అని రాజరాం బయలు దేరాడు.

— ఎన్. శ్రీనివాస జ్యోతి.